# కొత్త వేదిక

— ఎస్.కె. నాగేశ్వరరావు

నేను ఇంట్లో అడుగు పెట్టగానే, ఆనందరావు వచ్చి వెళ్ళాడని సుగుణ చెప్పింది. ఏదో అత్యవసరమైన ప నయితే తప్ప ఈ వేళ ఆనందరావు మా ఇంటికి రాడని తెల్సి, వెంటనే బయలుదేరాను!

ఆనందరావు నా మిత్రుడు! ఇద్దరం కలిసే చదువుకున్నాం. నా కయితే గవర్నమెంటు ఉద్యోగం దొరికింది. వాడి కది లభించక పోవడంతో స్వంతంగా కిళ్ళీ బడ్డీ తెరిచాడు. దాని మీద వచ్చే ఆదాయంతో రోగిష్టి తల్లినీ, ముగ్గురు చెల్లెళ్ళనీ పెంచాలి. వాళ్ళకు పెళ్ళిళ్ళు చేయాలి! ఇవన్నీ కుదరకే ముప్పయి ఏళ్ళు మీద పడినా ఆనందరావు పెళ్ళి మాత్రం చేసుకోలేదు.

"ఇంట్లో పెళ్ళి కెదిగిన ముగ్గురు చెల్లెళ్ళను పెట్టుకుని, తగుదునని నేను పెళ్ళి చేసుకోవడం బాగుండ దండీ! మీకు వీలుగా ఉంటే వాళ్ళకి తగిన సంబంధాలు చూసి పెట్టి పుణ్యం కట్టుకోండి!" తమ అమ్మాయిల పెళ్ళి ప్రయత్నాల మీద ఆనందరావు గడప తొక్కిన వారికి వాడు చెప్పే సమాధానం అది.

"ఏదో స్వంత కాళ్ళ మీద బ్రతుకుతున్నావు కదాని అడగడానికి వస్తే, మాకే నీ చెల్లెళ్ళకు సంబంధాలు వెదికే పని అప్పగిస్తున్నావా? చాల్లే....." అంటూ వా ళ్ళంతా జారుకున్నారు. పైగా, "ఇంట్లో ముగ్గురు పెళ్ళి కెదిగిన చెల్లెళ్ళున్నారా? ఇక ఈ ఇంటికొచ్చి మా అమ్మాయేం సుఖపడుతుందీ?" అంటూ దీర్ఘాలూ తీశారు.

అప్పుడప్పుడు తనకు మనసు బాగోలేనప్పుడు ఆనందరావు మా ఇంటికి రావడం, తన బాధలు చెప్పుకొని, నేను చెప్పే హిత వాక్యాలు విని మనసు కుదుట పడిన తర్వాత వెళ్ళడం మామూలే! పేరులో తప్ప జీవితంలో ఆనందం ఎరుగని ఆనందరావంటే నా కెందుకో తెలీని ఆపేక్ష!

మనిషికి ఎన్ని బాధలున్నా..... తన కంటే ఎక్కువ బాధలు, బాధ్యతలూ ఉన్న వాడిని చూసి, వాడి కంటే నా పరిస్థితే మెరుగు అని అనుకోవడం లాంటిదే నా పరిస్థితీ!

ఉద్యోగ మంటే ఉంది కానీ, అందుకు సరిపడా బాధ్యతలూ చేరిపోయాయి. చెల్లాయి పెళ్ళికి చేసిన అప్పు తీర్చడం. తమ్ముడ్ని ప్రయోజకుడ్ని చేయడం కోసం రెసిడెన్షియల్ కాలేజీలో చేర్పించి, చదువు'కొని' చెప్పించడం. ఇవన్నీ ఎదుటి వాళ్ళకు నా విషయంలో కష్టంతో కూడుకున్నవే. కానీ ఆనందరావుతో సరిపోల్చుకుంటే మాత్రం మబ్బు తునకల్లా తేలిపోయేవి!

ఈ రోజుల్లో ఒక్క ఆడపిల్ల పెళ్ళి చేయడమే బ్రహ్మ ప్రళయమంత ప న్నని సంగతి నాకూ తెలును! చెల్లెలి పెళ్ళి చేయడంలో ఆ బరువూ, బాధ నేను అనుభవించాను. అలాంటిది ముగ్గురు చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు నెత్తిన పడిన ఆనందరావు సంగతి తలచుకుంటేనే గుండె బరువెక్కి పోతుంది.

ఆనందరావు ఇంటి దగ్గరే ఉన్నాడు. నన్ను చూడగానే -

"చెల్లాయి చెప్పిందా? అనవసరంగా నీకు ట్రబు లిస్తున్నాను" అన్నాడు.

"ఏదో ముఖ్యమైన ప నయితే గానీ, ఈ రాత్రి వేళ ఇంటికి రావని తెల్సుగా. ఆఫీసులో పనుల వల్ల రావడం లే టయ్యింది. ను వ్వొచ్చి వెళ్ళావని సుగుణ చెప్పింది. వెంటనే ఇలా వచ్చాను. బయటకు వెళ్ళి మాట్లాడుకుందాం పద!" అన్నాను.

వాడు నాతో చర్చించాల్సిన విషయ మేమన్నా ఉంటే అది చెల్లెళ్ళ పెళ్ళి గురించే. ఆ సంగతులు ఇంటిలో మాట్లాడితే, ఆ పిల్లలు అన్నయ్య తమ కోసం పడుతున్న శ్రమను తలుచుకొని బాధపడతా రని, ఆ ప్రస్తావన అక్కడ తీసుకురాడు. ఆ విషయం నాకూ తెలును. అందుకే నాకు నేనుగా బయటకు వెళ్దాం అన్నాను. వాడు నా వంక మెచ్చుకోలుగా చూసి నవ్వేడు.

మజ్జిగ గ్లాసుతో పావని, ఆమె వెనుక కుసుమ, లలిత బయటకు వచ్చారు. వారి వంక పలకరింపుగా నవ్వాను. మజ్జిగ తా గి, గ్లాసు వాళ్ళ కందించి, ఆనందరావుతో పాటు నేనూ బయటకు నడిచాను.

కొంత దూరం నడిచాక, మా ఇద్దరి మధ్యా నిశ్శబ్దాన్ని భగ్నం చేస్తూ "ఏమిటి సంగతి?" ప్రశ్నించాను.

"సాయంత్రం షాపు దగ్గర ఎవరో మాట్లాడు కుంటుండగా విన్నాను. ఊర్లో నెల రోజుల పాటు ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నారట కదా?" అన్నాడు ఆనందరావు.

"అవునూ! నాకూ తెల్సింది. వచ్చే నెల పది నుండి ప్రారంభమట."

ఇప్పు డీ ఎగ్జిబిషన్ ప్రస్తావన వా డెందుకు తెచ్చాడో అర్థం కాలేదు.

"నీ పలుకుబడి ఉపయోగించి ఒక స్టాల్ ఏర్పాటు చేసుకోవడానికి నాకు అవకాశం దొరుకుతుందేమో ప్రయత్నించరా?" అడిగాడు.

నేను పని చేస్తున్నది మునిసిపల్ ఆఫీసులో. ఆ స్టాల్ ఏర్పాటు చేసేది కూడా మా పరిధిలోనే. "ఇదేమంత కష్టమైన పని కాదులే.... అలాగే!" మా టిచ్చేశాను.

"ఇంతేనా? పావని కే మన్నా సంబంధం వచ్చిం దేమో అనుకున్నాను. ఆ ప్రయత్నాలు చేయడం లేదా?" అడిగాను.

ఆనందరావు నవ్వాడు. ఆ నవ్వులో చిన్న విషాదం. "నీకు తెలియంది ఏముంది. పెళ్ళి చూపులకు వచ్చిన ప్రతి వాడూ - పావన్ని చూశాక 'ముహూర్తాలు ఎప్పుడు పెట్టుకుందాం' అనడం లేదు. 'కట్నం ఎం తిస్తారు?' అని అడుగుతున్నారు. పాతదైన ఇల్లు అమ్మే ద్దామంటే ఆ డబ్బు పావని పెళ్ళి చేయడానికే సరిపోదు. ఇక, మిగిలిన ఇద్దరి పెళ్ళి ఎలా చేయాలి? ఇలాంటి పరిస్థితుల్లో ఇల్లు కూడా ఆధారంగా ఉండకపోతే, పెద్ద పెద్ద అద్దెలు పోస్తూ బ్రతకడం కష్టమే. ఇల్లు అమ్మడం కంటే మంచి మార్గం కోసం

మీరు మిమిక్రీ చేస్తున్నారని నాకేం తెల్సు. ఏ పాముకు కోర యింట్లో దూరబడిందని



చూస్తుండగా, ఇదిగో .... ఈ ఎగ్జిబిషన్ గురించి తెల్సింది. నా అదృష్టం బా వుంటే నెల రోజులు స్టాల్ మీద సంపాదనతో పావని బరువు దింపు కోవచ్చు. మిగిలిన వాళ్ళ సంగతి తర్వాత ఆలోచించు కోవచ్చు... ఏ మంటావ్?

"నీ ఆలోచన బావుందిరా!" మనస్ఫూర్తిగా మెచ్చుకున్నాను వాడిని.

ఆ మర్నాటి నుంచే నా ప్రయత్నాలు ప్రారంభించేను స్టాల్ కోసం. ముందు అదే మంత కష్టమైన పని కా దనుకున్న నాకే దిగేక కానీ లోతు తెల్సింది కాదు.

పట్టణంలో పెద్ద పెద్ద వ్యాపారాలు చేసే వాళ్ళు కూడా తమ ప్రొడక్టుల ప్రచారం కోసం, మరింత సొమ్ము సంపాదించడం కోసం స్టాల్స్‌కు అవసరమైన దాని కంటే పోటీలు పడి మరీ ఎక్కువ మొత్తం చెల్లించి ఎగరేసుకు పోతున్నారు.

నె లంటే నెల రోజు లుండే ఎగ్జిబిషన్‌లోని ఒక స్టాల్‌కు ముప్పై వేలు అద్దె చెల్లించడం అంటే ఆనందరావు లాంటి అర్భకుడికి సాధ్యమయ్యే వనా? వాడికి మాట ఇచ్చేశాను. తెలిసిన వాళ్ళను పట్టు కొనయినా పని జరిపించాలి. తప్పదు!

నేను చేసిన ప్రయత్నాలన్నీ సఫలీకృత మయ్యాక, ఇరవై వేలకు స్టాల్ దొరికింది. ఇరవై వే లయినా ఆనందరావుకు కష్టమే.

ఇంతకు మించి మార్గం లే నప్పుడు దీనినే అనుసరించడం మంచిది. ఆ సాయంత్రమే ఆనందరావు కీ సంగతి చెప్పేను.

"ఇరవై వేలా?" నేను చెప్పగానే, వాడు ఆశ్చర్యంగా నోరు తెరిచేడు.

"నే నేదో సూక్ష్మంలో మోక్షం అనుకున్నాను. మనం పెట్టే ఖర్చులు పోను రోజుకు వెయ్యి రూపాయలయినా స్టాల్ మీద ఆదాయం కనిపిస్తుందని, నెల రోజులు కష్టపడితే పావ న్నో ఇంటిదాన్ని చెయ్యొచ్చని అనుకున్నానే..." ఆనందరావు ముఖంలో నిరుత్సాహం తాండవ మాడింది.

"ఆలోచించు. మనకు వచ్చిన ఆఫరే తక్కువ! నేను ఈ అవకాశం కోసం చాలా కష్టపడ్డాను" చెప్పాను.

"నీ మనసు నాకు తెలుసురా విస్సూ! కాకపోతే, నా అదృష్టమే బావోలేదు. ఇరవై వేలు అద్దె కోసం, మరో పది వేలు పెట్టుబడి కోసం మన చేతిలో ఉండాలి. ఈ అవకాశం వినియోగించు కోవాలంటే ఇల్లు అమ్మడం తప్ప మరో మార్గం లేదు. ఇక అది అమ్మడం వరకూ వస్తే మళ్ళీ మన ఆలోచనలన్నీ మొదటి దశకు చేరుతా యి. నిట్టూర్చాడు వాడు.

ఆనందరావు చాలా బాధపడుతున్నాడు. ఈ దేశంలో సగటు మనిషి తన భుజాలపై పడిన మోయరాని బరువును దింపుకోవడానికి చేస్తున్న మొదటి ప్రయత్నమే మంచులా కరిగి పోతుంటే, అది చూడలేక నిరాశతో నిర్వీర్యమై పోతున్నాడు!

"పోనీ ఒక పని చేద్దాం! స్టాల్ అద్దెలో సగం ముందు, మిగతా సగం తర్వాత ఇచ్చే ఏర్పాటు చేస్తాను. మన కిప్పుడు చేతిలో ఉండాల్సింది ఇరవై వేలు. ఇల్లు అమ్మే ప్రసక్తే లేదు. తా కట్టు పెట్టి పది వేలు పట్రా. నేను మిగిలిన పది వేలు సర్దుతా ను. సరేనా...." వాడికి దొరికిన ఈ అవకాశాన్ని వదలాలని నాకూ లేదు. ఈ ఎఫైర్‌లో వాడికి విజయం లభిస్తే ఆనందించే వాడిలో వాడికంటే నేనే ముందుంటాను.

నిచ్చెన మీంచి జారిపోతున్న వాడికి, తా డు సాయం అందినట్టు సంబరపడ్డాడు ఆనందం. "ఒరే! నీకు చాలా రుణపడి పోతున్నాన్రా...!" చేతులు పట్టుకుని కదిపేశాడు.

"ఇలాంటి పిచ్చి మాటలు తర్వాత గానీ, ముందు పని చూడు...." వాడ్ని వం పేసి, పది. వేలు తక్షణం సంపాదించే ప్రయత్నంలో పడ్డాను.

ఒకటి, రెండు రోజులు గడిచినా ఫలితం దక్కలేదు.

మరింక ఆలస్యం చేసినా, బయట డబ్బు దొరికే మార్గం కనిపించనూ లేదు!

పి.ఎఫ్. లోన్‌కు అప్లయ్ చేశాను. అది తొందరగా శాంక్షన్ కావడానికి కొందరి చేతులూ తడిపాను.

సుగుణ ఇ దంతా గమనిస్తూనే ఉంది. ఆనందరావంటే నే నెంత ప్రాణం పెడతా నో ఆమెకు తెలుసు. అందుకే అందరి ఆడవాళ్ళలా తనకుమాలిన ధర్మం కూడదనో, ఎంత స్నేహమయితే అప్పు చేసి మరీ సహాయ పడాలా అనో నన్ను అడిగి ఇబ్బంది పెట్టలేదు.

వారం రోజులు తర్వాత పదివేల కామతో ఆనందం గా డింటికి వెళ్ళాను.

వాడు నన్ను చూస్తూనే కౌగిలించుకున్నంత పని చేశాడు. ఇద్దరం ఆ సాయంత్రమే స్టాల్ కోసం అడ్వాన్సు కట్టేసి, సామానులు కొని జాగ్రత్త చేశాం.

నా కెంతగానో తృప్తి అనిపించింది. ఇలాంటి తృప్తి చెల్లెలి పెళ్ళి చేసి, అత్త వారింటికి పంపించినప్పుడు కూడా నేను పొందలేదు!




మనిషి తను తృప్తిగా భుజించిన తర్వాత లభించే ఆనందంకంటే, ఆకలిగొన్న ప్రక్క వాడికి ఉన్న దాంట్లో ఇచ్చి ఆదుకొన్నప్పుడు లభించే ఆనందమే ఉన్నతమైనదన్న సంగతి అనుభవైకవేద్య మయ్యింది!

స్టాల్స్ ఒక్కొక్కటే ఎగ్జిబిషన్‌లో లేస్తున్నాయి. ఆనందరావు కిళ్ళీ బడ్డీ మీద కుర్రాడ్ని పెట్టి పూర్తిగా స్టాల్ పనిలో పడిపోయాడు. నేను రెండు రోజులు సెలవు పడేసి, వాడికి సహకరించ సాగేను.

కోస్తా ప్రాంతంలో అతిపెద్ద ఎగ్జిబిషన్ అదే కావడం, గత నాలుగు సంవత్సరాలుగా వరుసగా కలిగిన ప్రకృతి వైపరీత్యాల వల్ల వాయిదా పడుతూ వచ్చి, ఎట్టకేలకు ఈ సంవత్సరమే ఆ ఎగ్జిబిషన్ రావడంతో దూర ప్రాంతాల నుంచి కూడా అక్కడకు సందర్శకులు వస్తున్నారు.

మొదటి రోజు 'స్టాల్' నిర్వహణలో ఆనందరావుకు, అతను రోజు వేతనం మీద నియమించిన కుర్రాళ్ళకు సహాయం చేసి, నేను వెళ్ళి పోయాను.

ఆఫీసు పనితో బిజీ అయిపోవడం వల్ల నేను మళ్ళీ ఆనందరావుని కలవడం పడలేదు. నా అంచనా ప్రకారం స్టాల్ బాగా రన్ అవుతుందనే అనుకున్నాను. అధమపక్షం అరవై వేలయినా ఈ నెల రోజుల అమ్మకాల మూలంగా లాభాన్ని వాడు కళ్ళ జూస్తాడని..... చివర్లో చేసిన అప్పులన్నీ తేర్చగా చేతిలో ముప్పయి వేలయినా మిగులుతా యని అనుకున్నాను. అంతేకాదు, అలాగే జరగాలని మనసులోనే దైవాన్ని ప్రార్థించాను కూడా.

వారం రోజుల తర్వాత, సరిగ్గా అర్ధరాత్రి పన్నెండు దాటిన సమయంలో తలుపు తట్టిన శబ్దం వినిపిస్తే, ఉలిక్కి పడి లేచాను. సుగుణ నిద్రపోతూంది. నేనే వెళ్ళి తలుపు తీశాను.

ఎదురుగా ఆనందరావు! మాసిపోయిన బట్టలతో, చెదిరిన జుత్తుతో నిద్ర లేమి వల్ల లోతుకు పోయిన కళ్ళతో కనిపించాడు.

వాడి నా అవతా రంలో చూడ్డంతో కంగారు కలిగింది. మంచినీళ్ళిచ్చి, హాల్లో కూర్చోబెట్టాను. "ఏమిటీ సంగతి? ఈ వేళప్పుడు వచ్చావు" అనడిగాను.

"స్టాల్ బాగా నడవడం లేదురా..." నిరాశ నిండిన గొంతుతో చెప్పాడు. "అదృష్టవంతుడ్ని చెడగొట్టే వాడు, దురదృష్టవంతుడ్ని బాగు చేసే వాడూ ఉన్నా కష్టమే నన్న సంగతి ఇప్పటికి గానీ నాకు తెలిసి రాలేదు. నేను నిజంగా దురదృష్టవంతుడ్నే. నా లాంటి వాడ్ని బాగు చేయాలనుకొని ను వ్వెన్ని ప్రయత్నాలు చేసినా నిష్ప్రయోజనం."

"నోర్ముయ్యిరా ఫూల్!" కసురుకున్నాను. "ఏమి టా మాటలు... ఇప్పు డే మయ్యిందని? రేపు నేను సెలవు పెట్టి స్టాల్ దగ్గరికి వస్తాను. ఎందుకు బాగా నడవడం లేదో చూస్తాను. అప్పుడే సరైన మార్గం ఎన్నుకుందాం? సరేనా... వెళ్ళు... ఇంటి దగ్గర చెల్లాయిలు కంగారు పడుతుంటారు." చాలా మానసిక ఒత్తిడిలో ఉన్న వాడ్ని ఎక్కువ సేపు

మాట్లాడించి, బాధ పెట్టడం ఇష్టం లేక ఇంటికి పం పేశాను.

తలుపు మూసి, వెనక్కి వచ్చి మంచం మీద పడుకోతుంటే, ఎప్పుడు లేచిందో సుగణ నన్నే చూస్తూ "రేపు సెలవు పెడుతున్నారా?" అడిగింది.

"రేపొక్క రోజే కాదు.. వారం రోజులు సెలవు పెడుతున్నాను. ప్రొద్దుట నన్ను పెందలాడే లేపు." లైటార్పి, కళ్ళు మూసుకున్నాను.

సుగుణ మాట్లాడం కానీ, గొణగడం కానీ రెండూ చేయలేదు!

కళ్ళు మూసుకున్నా ఎప్పటికో గానీ ఆలోచనల వల్ల నాకు నిద్రపట్టలేదు.

*** *** ***

అందమైన సీతకోక చిలుకలతో తోరణాలు కట్టిన పెళ్ళి పందిరిలా ఉంది ఎగ్జిబిషన్.

అరవై ఏళ్ళ వాళ్ళని సైతం ఇరవై ఏళ్ళ వయసులోనికి పరకాయ ప్రవేశం చేయించి, ఆనందంతో గంతులు వేయించేలా ఉంది అక్కడి వాతవరణం!

రకరకాల స్టాల్స్ ముందు రంగు రంగుల దుస్తులతో అమ్మాయిలు.... అబ్బాయిలు.. ఆఫీసర్లు... నౌకర్లు... యువకులు... వృద్ధులు.. సందడిగా, కలివిడిగా తిరుగాడు తున్నారు.

స్టాల్స్‌లో సందర్శకులను ఆకర్షిస్తూ, వా రడిగిన వాటిని అందిస్తూ చెప్పిన ధరకే బేరం లేకుండా వాటిని కొనిపిస్తూ అలసట లేకుండా శ్రమిస్తున్న సేల్స్ గరల్స్.

ఆధునిక ప్రపంచానికి అద్దం పడుతూ ఏర్పడిన ఆ ఎగ్జిబిషన్ వాతవరణంలో ఆనందరావు స్టాల్ 'వెల వెలా బోతూ కనిపించడంలో ఆశ్చర్యం లేదు.

ఎటువంటి ఆకర్షణ లేకుండా కేవలం సాయంత్రం యజమాని ఇచ్చే వేతనం కోసమే త మున్నట్టు నిల్చున్న సేల్స్‌మెన్ పని లేకుండా ఖాళీగా ఉన్నారు.

కౌంటర్ దగ్గర ఆనందరావు విచారంగా ఉన్నాడు.

నన్ను చూడగానే వాడి కళ్ళు 'ఇదీ సంగతి' అని చెప్పనే చెప్పాయి. అవి చెప్పక ముందు నాకు పరిస్థితంత అర్థమయ్యింది.

ఇలాగే మరో రెండు రోజులు పరిస్థితి కొనసాగితే ఆనందరావు గుండె బేజారెత్తి పారిపోత డు. అప్పులతో వాడి కుటుంబం బజార్న పడుతుంది. ముగ్గురు చెల్లెళ్ళలో మొదటి చెల్లిలి పెళ్ళి సమస్యే పూర్తిగా జటిలమై కూర్చుంటుంది. నేను ఆలోచనల్లో పడ్డాను.

పాత చింతకాయ పచ్చడి లాంటి ఆనందరావు స్టాల్‌కి కొత్త కళ రప్పించాలి. మొత్తం ఎగ్జిబిషన్ కొచ్చే జనమంత ఈ స్టాల్ చేత ఆకర్షింపబడాలి.

అందుకు కుర్రాడ్ని కూర్చోపెట్టి, ఆనందరావుని తోడ్కొని ముందుకు కదిలాను. జనంతో కిటకిట లాడుతున్న మిగిలిన స్టాల్స్ వంక అబ్బురంగా చూస్తున్నాడు వాడు.

ఎగ్జిబిషనంత ప్రదక్షిణం చేయించి, మునిసిపల్ వాటర్ వర్క్స్ ఆవరణలో ప్రశాంతంగా ఉన్న ప్రాంతంలోకి తీసుకు వెళ్ళాను.

"ఆనందం! నీ స్టాల్ దగ్గర బిజినెస్ ఎందుకు లేదో గమనించావా?" అడిగాను. "బహుశా గమనించి ఉండవు. నీ స్టాల్‌లో సరుకు పూర్తిగా క్వాలిటీ గలదే అయినా, సరుకు క్వాలిటీతో పాటు దానికి పబ్లిసిటీ, దానిని వినియోగదారునికి అందించే బ్యూటీ ఉండాలోయ్. అదే వ్యాపార రహస్యం. అది లేకే నీ స్టాల్‌లో ఈగలు చేరుతున్నాయ్." నవ్వాను.

వాడు ఏడ్వలేక నవ్వబోయాడు. రాలేదు. నవ్వు మరిచిపోయి చాలా ఏళ్ళయి నట్టుంది వాడి ముఖం.

"మన మో పని అర్జంటుగా చేయాలి" అన్నాను.

"ఏమి టా పని?" అడిగాడు కుతూహలంగా.

"నువ్వు దీన్ని ఈజీగా తీసుకోవాలి. ప్రస్తుతం ఎలాంటి వ్యాపారాని కయినా సేల్సు గరల్స్ ఉండాలి. వాళ్ళు అదంగా కూడా ఉండాలి. మన కిప్పుడు అందమైన సేల్సు గరల్స్ దఒరకడం కష్టమే. ఎగ్జిబిషన్స్‌కు ముఖ్యంగా వాళ్ళను చూడ్డానికి, త కి తరించిపోయి ఎంత డ బ్బయినా సరే చెల్లించి వాళ్ళ చేతులు మీదుగా వస్తువులను కొని తీసుకు వెళ్ళడానికి వస్తుంటారు చాలా మంది.

అలాంటి ఆలోచనే లేకపోతే, బజార్లో బోలెడు షాపులున్నా మొత్తం పట్టణమంత ఇక్కడే చేరిందంటే ఆశ్చర్యమే కదా! అందుకని నువ్వు వెంటనే ఇంట్లో ఉన్న నీ చెల్లెళ్ళను సేల్సు సెక్షన్‌లో పెట్టాలి..."

"నో...." గట్టిగా అరిచాడు ఆనందరావు.


"జరిగిన నష్టం చాలు. స్టాల్ మూసేస్తాను గానీ మా ఇంటి ఆడపిల్లల్ని జనం మధ్యలో సంతలో పుచ్చకాయల్లా చేయను. ప్రతివాడూ ఆబగా వాళ్ళ వంక చూస్తే నేను సహించ లేను."

"ఉద్రేక పడకురా... నిదానంగా ఆలోచించు... ఇం దాక నువ్వు చూసిన స్టాల్స్‌లోని ఆడపిల్లలు మాత్రం నీ లాంటి అన్నకు చెల్లెళ్ళు కాదూ! ఇది బ్రతుకు తెరువు కోసం ఎన్నుకున్న మార్గం. ఇది తప్పూ, నేరం కాదు. ఆ పిల్లలకూ హాయిగా పెళ్ళి చేసుకొని కాపురం చేసుకోవాలనే ఉంటుంది. కానీ ఎంత మందికి పరిస్థితులు సహకరిస్తాయి చెప్పు."

"ను వ్వెన్ని చెప్పినా విన్నూ, పరాయి మొగవాళ్ళ ముందు నా చెల్లెళ్ళని నిలబెట్టేందుకు నా మన స్సంగీకరించడం లేదురా. మా కు. టుంబం పరువూ - ప్రతిష్ఠా నేను వాళ్ళను ఎగ్జిబిషన్ స్టాల్‌లో నిలబెట్టి తీయలేనురా..." చాలా ఆవేశంగా అన్నాడు ఆనందం.

"ఒరే ఆనందూ! ఎందుకురా అలా అనుకుంటావ్? నీ పెద్ద చెల్లెలు పావనిని పెళ్ళి చూపులంటూ ఎంత మంది మగాళ్ళ ముందు నువ్వు కూర్చోబెట్ట లేదూ? వా ళ్ళెవరైనా ఆ పిల్ల అందాన్ని చూసి చేసుకుంటామని ముందుకు వచ్చారా? ఇప్పటికీ నువ్వు ఎందర్నో నా చెల్లెల్ని చూ డ్డానికి రం డంటూ ఆహ్వానిస్తూనే ఉన్నావు. వా ళ్ళంతా పరాయి మొగాళ్ళు కాదా? పె ళ్ళయ్యే వరకూ ప్రతి మొగవాడూ ఆడపిల్లకు పరాయివాడే... కాలం మారుతూందిరా! ఆడపిల్ల ఎన్నో పనులు, ఉద్యోగాలూ, వ్యాపకాలతో మగవాడికంటే ముందుంటున్నది. నీ పిచ్చి ఆలోచనలు మాని నేను చెప్పినట్టు చేయ్. ఇది నీ కుటుంబ పరువూ, ప్రతిష్ఠలను తీసేదేం కాదు. రేపు నీ సంపాదనతో వాళ్ళ పెళ్ళిళ్ళు జరిగితే నీ ప్రయోజకత్వం నీ కుటుంబం ప్రతిష్ఠను మరింత పెంచుతుంది. ఆలోచనల్తో ఆలస్యం చేసి మూర్ఖ త్వాని పెంచుకోకు. నీ ముందున్న పెద్ద సమస్యను పరిష్కరించు కోవడానికి ఇది మంచి అవకాశం. నీ చెల్లెళ్ళ భవిష్యత్తుకు, వాళ్ళ పెళ్ళిళ్ళు సజావుగా జరిగేందుకు ఇదే సరికొత్త వేదిక... ఇక నీ ఇష్టం." చెప్పి, వెను దిరిగాను నేను.

గుర్రాన్ని నీటి వరకూ తీసుకెళ్ళగలం గానీ, దానికి ఇష్టం లేని నీటిని బలవంతంగా త గించలేం. ఆనందరావూ ప్రస్తుతం నా కలాగే కనిపించాడు. వాడికి నిజంగా ఈ సమస్యను ఎదుర్కోవాలంటే అందుకు తగిన మార్గాన్ని



ఎన్నుకుంటాడు.

మర్నాడు ఆనందరావు ఏ మార్గం ఎన్నుకున్నాడో తెలుసుకొనేందుకు వెళ్ళాను. ఆనందరావు స్టాల్ కనిపించడం లేదు.

అక్కడ జనమే కనిపిస్తున్నారు! కొంపతీసి, వీడు రా త్రన్నట్టు స్టాల్ ఎత్తేయ లేదు కదా? అనుమానంగా ముందుకు వెళ్ళాను.

నా అనుమానం నిజం కాలేదు. థాంక్ గాడ్!

ఆనంధరావులో నిజమైన ఆనందం చాలా కాలానికి కనిపించింది.

పావని, కుసుమ, లలిత స్టాల్ ముందున్న జనాన్ని నవ్వుతూ రిసీవ్ చేసుకొని, వాళ్ళకి కావలసినవి అందిస్తున్నారు.

మచ్చ పెట్టడానికి ఎవరూ సాహసించని వారి అందం ఆ స్టాల్‌కే కాద, ఎగ్జిబిషన్ మొత్తానికే ప్రత్యేక ఆకర్షణ అయ్యింది.

ఆనందం గాడి కంటే ఎక్కువ ఆనందంగా ఉంది నాకు!

సెలవు కాన్సిల్ చేసుకొని, ఆ మర్నాడు డ్యూటీలో జాయి నయిపోయాను.

రోజులు గడుస్తున్నాయి.!

"నేటితో ఎగ్జిబిషన్ ముగుస్తోంది."

లోకల్ పేపర్‌లో వార్త కనిపించింది. ఆ రోజంతా ఆఫీసు పనితోనే సరిపోవడంతో ఆనందరావు స్టాల్‌కు వెళ్ళాలని మనసులో ఉన్నా కుదరలేదు.

రాత్రి ఇంటికి వెళ్తే, గుమ్మంలోనే సుగుణకు బదులు ఆనందరావే ఎదురొచ్చాడు. కళ్ళల్లో కొత్త కాంతితో.

"ఇదిగో ను వ్విచ్చిన పది వేలు... ఇది నే నిచ్చే శుభలేఖ." వాటిని అందిస్తూ చెప్పాడు.

"శుభలేఖా?..." ఆశ్చర్యం, సంతోషం, ఆనందం ముప్పిరిగొనగా అన్నాను.

"అఁ.... శుభలేఖే! జీవితంలో ఒక్క చెల్లెలి కయినా పెళ్ళి చేయగలనా అనే సందేహంలో ఉన్న నాకు ను వ్వందించిన స్నేహ హస్తం.... నువ్వు చూపించిన 'కొత్త వేదిక'తో ఒక్కసారిగా ముగ్గురు చెల్లెళ్ళను వధువుల్ని చేస్తున్న శుభలేఖ..." ఉద్వేగంతో చెప్పుకుపోతున్నాడు ఆనందం.

"అందమైన నా చెల్లెళ్ళను అందమైన మనసున్న ముగ్గురు యువకులు పెళ్ళి చేసుకోవడానికి ముందుకు వచ్చారా్రా విన్నూ... వాళ్ళు కట్నం వ ద్దంటున్నా... స్టాల్ మీద 'లక్ష లాభం' లక్షణమైన వాళ్ళకు పంచేస్తున్నాను. నువ్వు స్నేహితుడువే అయినా ఈ పెళ్ళిళ్ళకి పెద్ద దిక్కువు నువ్వే... నువ్వే జరిపించాలి దగ్గరుండి..."

ఆప్యాయంగా కౌగిలించుకున్నాను ఆనందాన్ని. నా కళ్ళల్లో చిప్పిల్లిన 'తృప్తి' వాడి తలను అభిషేకిస్తుంటే, నా అర్ధాంగి సుగుణ నిండు గుండెతో మమ్మల్ని చూస్తూంది - నేడు మృగ్యమై పోతున్న నిజమైన 'స్నేహా'న్ని మాలో కళ్ళ నిండుగా చూసుకుంటూ! ★

